
వెల్గటూర్: గంగపుత్రుల సమావేశంలో మాట్లాడుతున్న కొప్పుల ఈశ్వర్


గొల్లపల్లి : బొంకూర్‌కు చెందిన వార్డు సభ్యుడిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఈశ్వర్

# కొప్పుల ఈశ్వర్‌కే మా మద్దతు

- వెల్గటూర్ మండల గంగపుత్రుల తీర్మానం
- ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి సమక్షంలో 200మంది చేరిక

వెల్గటూర్, నవంబర్ 16: ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు వెల్గటూర్ మండల గంగపుత్రులు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ మేరకు ఆ సంఘ నాయకులు కొప్పులను కలిశారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరు కాగా వివిధ పార్టీలకు చెందిన 200 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి కొప్పుల పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంగపుత్రులు మాట్లాడుతూ, ధర్మపురి నియోజకవర్గానికి ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి స్థానియకులకు ఉపాధి కల్పించాలని కోరారు. అనంతరం మంత్రి ఫిష్ ప్రాసెసింగ్ యునిట్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పోనుగోటి రామ్మోహన్‌రావు, గంగుల అశోక్, గూడ రాంరెడ్డి, చుక్క శంకర్‌రావు, గండ్ర నర్సింగరావు, గండ్ర విష్ణువర్ధన్‌రావు, చల్లూరి రాంచందర్, లక్ష్మణ్, రమేశ్, సురేశ్, కుమార్, నరేశ్ తదితరులు ఉన్నారు.

## వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక

గొల్లపల్లి, నవంబర్ 16: బొంకూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బొంకూర్ బీజేపీ గ్రామ అధ్యక్షుడు, వార్డు సభ్యుడు సాంబారి శ్రీనివాస్, కాంగ్రెస్ వార్డు సభ్యులు మాదాసు నారాయణ, సూరమల్ల కమలాకర్‌తో పాటు 20 మంది కార్యకర్తలు పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కందుకూరి సత్తయ్య, నాయకులు దామోదర్ రావు, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.


ధర్మపురి: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


పెగడపల్లి : నందగిరిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# సంక్షేమం కావాలంటే బీఆర్‌ఎస్‌నే గెలిపించాలి


గొల్లపల్లి: కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న నాయకులు

- గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం
- కారు గుర్తుకు ఓటెయ్యాలని విన్నపం

ధర్మపురి, నవంబర్ 16: అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నాయకులు, కార్యకర్తలు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో పత్రాలతో పాటు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. ధర్మపురిని గత పాలకులు పట్టించుకోలేదని, ఆలయ అభివృద్ధిని సైతం విస్మరిస్తే సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపారన్నారు. ప్రచారంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీటీసీ బత్తిని అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్ కుమార్, వైస్ చైర్మన్ అక్కనపల్లి సునీల్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు వేణు, అశోక్, యూనస్, అనంతుల విజయలక్ష్మి-లక్ష్మణ్, వొడ్నాల ఉమాలక్ష్మి-మల్లేశం, తరాల కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు అలీం, వసంత్, నాయకులు సంగి శేఖర్, ఇనుగంటి వెంకటేశ్వరరావు, భారతపు మంజుల-గుండయ్య, గడ్డం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో

గొల్లపల్లి, నవంబర్ 16: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కల్యాణ లక్ష్మి, దళిత బంధు, రైతు బంధు, రైతు బీమా, రైతుకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి రావడానికి కారు గుర్తుకే ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్తయ్య, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు రమేశ్, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, ఉప సర్పంచ్ రాజశేఖర్, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు లింగా రెడ్డి, నారాయణ రెడ్డి, నాయకులు లింగా రెడ్డి, తిరుపతి, వీరస్వామి, గంగాధర్, వెంకటేశ్, శ్రీనివాస్, రాకేశ్, జలంధర్, సత్యం, కిరణ్, రాణి, మల్లయ్య పాల్గొన్నారు.

## పెగడపల్లి మండలంలో

పెగడపల్లి, నవంబర్ 16: పెగడపల్లి, నందగిరి గ్రామాల్లో మంత్రి ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ మేర్గు శ్రీనివాస్, విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగాధర్, నాయకులు మాదారపు కరుణాకర్‌రావు, నారెడ్డి రాజిరెడ్డి, తాటిపాముల రాజు, బొమ్మెన స్వామి, గండ్ర ప్రవీణ్‌రావు, బోగ లక్ష్మీనారాయణ, మాల రవి, రౌట్ల లచ్చయ్య, సత్యం, పద్మ, లక్ష్మి, జమున, గంగవ్వ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై ఆంధ్రా పాలకుల కుట్రలు

ధర్మపురి, నవంబర్ 16: తెలంగాణపై ఆంధ్రా పాలకుల కుట్రలు ఇంకా కొనసాగుతున్నాయని, వారి కుట్రలు తిప్పికొట్టాలంటే బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం, బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఓయూ జేసీసీ, ఎస్‌యూ జేఏసీ నాయకులు మందల భాస్కర్, చెన్నాల చైతన్య పేర్కొన్నారు. గురువారం ధర్మపురి బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ధర్మపురి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ సమర్థత కలిగిన నాయకుడన్నారు. నియోజకవర్గానికి ఈశ్వర్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా దొరకడం ప్రజల అదృష్టమన్నారు. అందుకే ఆరు సార్లు వరుసగా గెలిచారన్నారు. అవినీతి లేని నాయకుడిగా పేరుతెచ్చుకొని మరోసారి గెలువబోతున్నారన్నారు. సమావేశంలో డీసీఎమ్మెస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, జడ్పీటీసీ బతిని అరుణ, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్ తదితరులున్నారు..

## వైభవంగా గోదావరి హారతి


నదికి హారతినిస్తున్న భక్తులు, దేవస్థాన సిబ్బంది

ధర్మపురి, నవంబర్ 16: కార్తీకమాసం సందర్భంగా హరిహర క్షేత్రమైన ధర్మపురిలో గురువారం గోదావరి హారతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసం మూడో రోజైన గురువారం భక్తులు గోదావరి నదిలో స్నానాలచరించి కార్తీక దీపాలను వదిలారు. లక్ష్మీనర్సింహస్వామి ఆలయం నుంచి సాయంత్రం వేళలో దేవస్థాన సిబ్బంది మేళతాళాలతో గోదావరి నది వద్దకు చేరుకున్నారు. గోదావరి ఒడ్డున నదీమా తల్లికి పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదావరికి హారతి ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపాలు వదిలి భక్తిప్రపత్తులను చాటుకున్నారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, రెనొవేషన్ కమిటీ సభ్యుడు ఇందారపు రామన్న, వేదపండితులు బొజ్జ రమేశ్‌శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్‌శర్మ, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ఉప ప్రధానార్చకుడు నేరెళ్ల శ్రీనివాసాచారి, ముఖ్య అర్చకుడు నంబి శ్రీనివాసాచార్యులు, అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబానికి మంత్రి పరామర్శ


సర్పంచ్ శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి ఈశ్వర్

పెగడపల్లి, నవంబర్ 16: లింగాపూర్ గ్రామ సర్పంచ్ ఈరెల్లి శంకర్ బుధవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందగా, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శంకర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సర్పంచ్ కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ ఏ లక్ష్మణ్‌కుమార్, బీఆర్‌ఎస్ నేత రమణారావు, జడ్పీటీసీ రాజేందర్‌రావు, పలువురు అధికారులు, వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు సర్పంచ్ శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పోలింగ్ కేంద్రాల సందర్శన

పెగడపల్లి, నవంబర్ 16: నంచర్ల, నామాపూర్, సుద్దపల్లి, బతికపల్లి, పెగడపల్లి, ఎల్లాపూర్ తదితర గ్రామాల్లోని అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ రవీంద్రకుమార్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, మండలంలో కొన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, అక్కడ ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. డీఎస్పీ వెంట పెగడపల్లి ఎస్‌ఐ సీహెచ్ సతీశ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

వెల్గటూర్, నవంబర్ 16: ఎస్‌జీఎఫ్ 67వ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎండపల్లి విద్యార్థి పులి రూబీ రతన్ ఎంపికైనట్లు జగిత్యాల జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు మారపెల్లి కృష్ణారెడ్డి తెలిపారు. ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు మహబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 పోటీల్లో ప్రతిభ చూపి వచ్చే నెలలో హర్యానాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు వివరించారు. రూబీ రతన్ ఎంపికపై ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## మెట్‌పల్లికి చేరిన రాములోరి వెండి పాదుకలు

మారుతీనగర్, నవంబర్ 16: అయోధ్య రామమందిరంలో సమర్పించబోయే వెండి పాదుకలు గురువారం మెట్‌పల్లి పట్టణానికి చేరాయి. పట్టణ శివారులోని ఆరపేట శివాలయం, కాశీబాగ్ హనుమాన్ ఆలయం, శ్రీ వాసవీమాత, అభయహస్త హనుమాన్ ఆలయాలతో పాటు కోదండ రామాలయానికి ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో భక్తులు రాముని పాదాలకు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.